# నారద భక్తి సూత్రాలు



ప్రచురణ:
ధర్మప్రచార పరిషత్తు
తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి

# నారద భక్తి సూత్రములు

నారదుని భక్తి సూత్రములకు

సరళభావానువాదం


వ్యాఖ్యాత - అనువాదకుడు

**అన్నవరం ఆదిశేషయ్య**



ప్రచురణ :

**ధర్మ ప్రచార పరిషత్తు**

తిరుమల తిరుపతి దేవస్థానములు,

తిరుపతి.

# నారద భక్తి సూత్రములు

రెండవ ముద్రణ :1,00,000 ప్రతులు

2003

వెల : అమూల్యము

ప్రచురణ :

ధర్మప్రచార పరిషత్తు

తిరుమల తిరుపతి దేవస్థానములు

తిరుపతి.

డి.టి.పి :

శ్రీ అసంగానంద గ్రాఫిక్స్, శ్రీవ్యాసాశ్రమము.

ముద్రణ :

శ్రీ పారాశర్య ప్రెస్, శ్రీ వ్యాసాశ్రమము,

ఏర్పేడు, ఫోన్: *08578-287528.*

# నివేదన

పుట్టిన ప్రతిజీవీ ఏగో ఒకనాడు తిరిగి స్వస్థానమైన పరంధామం చేరక తప్పదు. జీవాత్మ పరమాత్మ చైతన్య స్రవంతిలో ఏనాటికైనా విలీనం కావలసినదే.

మాయాజాలంలో తగుల్కొని స్వస్వరూపస్మృతి గోల్పోయి తాపత్రయపీడితులై అరిషడ్వర్గం చేజిక్కిన జీవులకు జ్ఞాన భిక్షపెట్టి, కళ్ళు తెరిపించి, స్వస్వరూపతత్త్వం తెలియజేసి వారికి చతుర్థ పురుషార్థమైన ముక్తిని ప్రసాదించడానికి అనేక మార్గాలున్నాయి. వాటిలో భక్తి మార్గం మహోత్కృష్టమైనది.

అహంకారమమకారాలకు లోనై పరితపించే మానవుణ్ణి మాధవునివైపు మరలించేది భక్తియోగం. అది సకల చరాచర సృష్టినీ భగవత్స్వరూపంగా భావింపజేస్తుంది. మానవసేవయే మాధవసేవ అన్న విశ్వాసం కలిగిస్తుంది.

భక్తి తత్త్వాన్ని వివరించే గ్రంథాలు అనేకం ఉన్నాయి. భాగవతాది గ్రంథాలలో భక్తి స్వరూపం విపులంగా నిరూపింపబడింది. అయితే "నారద భక్తి సూత్రాలు" భక్తితత్త్వాన్ని విశదీకరించే గ్రంథాలలో తలమానికంగా విరాజిల్లుతున్నది.

భగవంతునిపై గల పరమ ప్రేమయే భక్తి అని నారద మహర్షి భక్తిని నిర్వచించాడు. ఆయన గోపికల భక్తి మార్గదర్శక మని నిరూపించాడు. ఎనభైనాల్గు సూత్రాలలో భక్తి తత్త్వాన్ని సమగ్రంగా విపులీకరించాడు.

ప్రస్తుతం తిరుమల తిరుపతి దేవస్థానం వారి ధర్మప్రచార పరిషత్తు ప్రసిద్ధ రచయిత శ్రీ అన్నవరం ఆదిశేషయ్య కూర్చిన అనువాదంతో నారద భక్తి సూత్రాలను ప్రచురిస్తున్నది. ఇందులో మూల సూత్రాలు, వాటికి తాత్పర్యం, మాత్రా ఛ్ఛందస్సులో సరళభావానువాదం సమకూర్చ బడ్డాయి. జిజ్ఞాసు జనానీకానికి ప్రాచీన భక్తి సాహిత్యాన్ని ముద్రించి ఉచితంగా అందించాలన్న ఉదాత్తమైన ప్రణాళిక క్రింద ఈ గ్రంథం ప్రచురింప బడుతున్నది.

పాఠకులు ఈ గ్రంథం ద్వారా నారదమునీంద్రుని భక్తి తత్త్వాన్ని గ్రహించి పాటించి పురోగమించి భగవత్కృపకు పాత్రులు కాగలరని విశ్వసిస్తున్నాము.

తిరుపతి — సముద్రాల లక్ష్మణయ్య

13-6-99 — కార్యదర్శి, ధర్మప్రచార పరిషత్తు.

# నారద భక్తి సూత్రములు

## (నారదుని భక్తి సూత్రములకు సరళభావానువాదం)

## ప్రస్తావన

"గోవిందుని భజించుము. ముమ్మారు 'గోవిందా'యని తరించుము" అంటాడు ఆదిశంకరాచార్యులవారు.

**"చేతులారంగ శివుని పూజింపడేని**
**నోరు నొవ్వంగ హరికీర్తి నుడువడేని**
**దయయు సత్యంబు లోనుగా దలపడేని**
**కలుగ నేటికి తల్లుల కడుపు చేటు" -**

అంటుంది భాగవతం.

పురుటి నొప్పులకు సార్థకత కలిగిస్తూ, ముక్తిని ప్రసాదించే మానవ జన్మ లభించినందుకు సర్వేశ్వరునికి కృతజ్ఞతలు తెలుపుకొంటూ ఆ మహదవకాశాన్ని సద్వినియోగం చేసుకోటానికి సన్నద్ధులు గావటం సర్వజనుల కర్తవ్యం. ముక్తిని పొందటానికి మార్గాలు కర్మశీలికి, కార్యసాధకునకు మూడు. భక్తి, జ్ఞానం,

యోగం - ఆశ్రయం. కలియుగవాసులకు భక్తి మార్గమే సులువైనది. భక్తిని గూర్చిన చర్చలు ఎన్నో జరిగాయి, జరుగుతున్నాయి, జరుగనున్నాయి. బంధాలున్నంత వరకూ బంధ విముక్తి మార్గాలు వర్ధిల్లుతూనే ఉంటవి. బ్రహ్మమానస పుత్రుడైన నారద మహర్షి నిరంతరం విష్ణువుపై లగ్నమైన చిత్తంతో, హరి నామ స్మరణ చేస్తూ లోకశోకాలను ఉపశమింపజేసే జగడాల అను సంధానకర్త. ఆయన తన భక్తి సిద్ధాంతాన్ని ఎనుబదినాలుగు సూత్రాలలో నిబద్ధించారు. ఆ సూత్ర సారాన్ని ఆస్వాదిద్దాం లఘువుగా.

## ప్రథమాధ్యాయము - భక్తి స్వరూపము

### మొదటి సూత్రము

**అథాఽతో భక్తిం వ్యాఖ్యాస్యామః.**

భగవద్భక్తి తత్త్వమును గ్రహించుటకు ఇచ్ఛ గలిగి, తగు మానసిక శక్తిని, అనుకూలపరిస్థితులను ఏర్పరచుకొని సంసిద్ధులైయున్న యధికారులకు ఇప్పుడు భగవద్భక్తి

తత్త్వమును వివరింతుము. అర్హత గలిగిననే అనుగ్రహము సంప్రాప్తించును. అర్హతయూ ఈశ్వరానుగ్రహముననే సిద్ధించును.

సుదృఢమై, విమలమై వినయ సంపన్నమై
సంకల్పము, పరమాత్మ సాక్షాత్కారమై
సాగు వారెవరైన, వారికుపయుక్తమౌ
సద్భక్తి తత్త్వ వ్యాఖ్య గావింతు మిపుడు.

## రెండవ సూత్రము

**సా త్వస్మిన్ పరమప్రేమరూపా.**

పరమాత్మపై అపారమైన ప్రేమ కలిగియుండుటయే భక్తి. అచంచల విశ్వాసము ప్రేమకు పునాది. అది అనంత తత్త్వావలోకమునకు అనాది. విశ్వసించినవానికి విశ్వేశ్వ రానుగ్రహము అరచేతి ఉసిరిక.

మరేధ్యాసయును లేక భావము ఏకమై
మమైక్యమై సమసమైక్యమై, అంకితమై

మనసా పరమాత్మ నపారముగ ప్రేమించు
మనోజ్ఞభావనా క్రమము భక్తి రూఢిగన్.

## మూడవ సూత్రము

అమృతస్వరూపా చ.

భగవంతుని యందు చూపెడు అపారప్రేమ రూపక భక్తి, అనంతమైన బ్రహ్మానంద స్వరూపమే గాని అన్యముగాదు. విరుద్ధ భావనల ఊసే లేని ప్రేమలో విశ్వ కళ్యాణమే గాని విషయ వాంఛలురుకవు. విషప్రసక్తి అంకురించదు. అనంతమే నిత్యము. అదొక్కటే సత్యము.

సర్వాంతర్యామిపై సడలని సద్భక్తి
సతతమై, సత్యమై, సకలమై, అఖిలమై
సద్వివేక జ్వలితమై యొప్పు, అమృతమై
సమతత్త్వమై సర్వేశ్వర స్వరూపమై.

## నాల్గవ సూత్రము

యల్లబ్ధ్వా పుమాన్ సిద్ధో భవత్యమృతో భవతి తృప్తో భవతి.

ఏ పురుషుడు భక్తిని పొందగలిగెనో, అతడు సిద్ధుడు. అతనికి మృతిలేదు. అతడు సదా సంతుష్టుడై శాంతుడై యలరును. అతడున్నచోట సంతృప్తి సకలమై పరగును.

ఎవ్వాని భక్తి ఫలించునో తానెవడో
ఎరుకయై, అతడు పరిపూర్ణుడై భాసించు
ఎదనెట్టి కోరికలు లేక సంతుష్టుడై
ఎల్లపుడమరుడాత్మానందవేద్యుడునై.

## ఐదవ సూత్రము

యత్ప్రాప్య న కిఞ్చిద్వాఞ్ఛతి, న శోచతి,
న ద్వేష్టి, న రమతే నోత్సాహీ భవతి.

అమృత స్వరూప భక్తి ప్రాప్తించిన తరువాత అట్టి పురుషుడు మరెద్దానినీ కోరడు. ఎట్టి దుఃఖము లెదురైననూ, చింతపడడు. దేనిపైననూ ద్వేషభావము వహింపడు. దేనినీ యనుభవించ నెంచడు. సర్వారంభ పరిత్యాగియై ఆత్మార్థమై యుద్యమింపక నిశ్చలుడై మనుగడ సాగించును.

అనన్య భక్తి నెవడా పరమాత్మపై నిల్పు
అతని నావహింప వెట్టి సుఖదుఃఖములును
ఆసక్తి రహితు డత్యంత నిర్మలుడు నౌ
అనంత సత్య నిరత జీవన్ముక్తు డతడు.

## ఆరవ సూత్రము

యద్జ్ఞాత్వా మత్తో భవతి, స్తబ్ధో భవతి, ఆత్మారామో భవతి.

ఎవనికి ప్రేమ స్వరూపము, ఆత్మ స్వరూపము అవగత మగునో అతడు భక్తి రసపాన మత్తుడై మేన్మరచి చరించును. స్తబ్ధుడు. సర్వవ్యాపార శూన్యుడునునై పరగును. ఆత్మారామ స్వరూపుడైన భక్తుడు నిజముగ జీవన్ముక్తుడు. అతడున్న చోటు అసలైన ముక్తిధామం. ప్రశాంతతను పంచే ఆత్మ ఆవాసం.

పరాభక్తితత్త్వ పరిపుష్టి నెరిగి తాను
పరమైశ్వరాంకితుడై ఆత్మోన్మత్తుడై
పరగు నెపుడు విమల మానసుడై. శాంతుడై
పరధ్యానము లేక ప్రేమ పరిపూర్ణుడై.

## ఏడవ సూత్రము

సా న కామయమానా నిరోధరూపత్వాత్.

పరమాత్మపై అపారమైన ప్రేమ కలిగియుండు భక్తిభావ మందుచిత్తుమెప్పుడునూ ఇంద్రియానందమునకు విముఖమై యుండును. కామ భావమునందువలె అది ఇంద్రియముల బందీయైయుండదు. స్వేచ్ఛానిరతికి నిర్భీతి నిలయమై యలరారును.

ఎల్లవేళల నన్య ప్రస్తావనే లేక
ఎరుకెల్ల యా పరమాత్మ నెరుగుటే గాగ
ఎటునిల్చు కోరికల వలయ మత నెదిరి ఎదుట
ఎదయంత భోగ నిరసన ప్రణవమై నిలువ.

## ఎనిమిదవ సూత్రము

నిరోధస్తు లోకవేదవ్యాపార న్యాసః.

పరాభక్తుడు లౌకికమైన, నైతికమైన వ్యాపారములు రెండింటిని పరమాత్మకే ప్రపత్తి గావించవలెను. త్రికరణముల

యందొకే రచన. సమైక్య ప్రణాళికతో సమ సందర్శనాను భూతి కనుక్షణ మాలవాలమై చరించవలెను.

నిజమెరిగి మనసు నిశ్చలానంద నియమ
నియతులందు నిలకడగ తాను నిలుచుతరిన
నిలువవు మనమునందు లౌకికానందముల
నిగమ నియమిత కర్మకాండల నీడలైన.

## తొమ్మిదవ సూత్రం

తస్మిన్ అనన్యతా తద్విరోధిషూదాసీనతా చ.

దైవముపై కలిగియుండెడు అపారమైన ప్రేమ అనన్యమై, అనన్యభావమునకు అన్యమైన భిన్నమైన భావములపై ఉపేక్షాభావము నెరపవలెను.

అవిరళభక్తి పరమాత్మపై పాదుకొల్పి
అనవరత మాభక్తి కుదురు లందింతేని
అన్యభావ బీజముల బడనీక, సాక్షి గ
అనంతత్త్వ వీక్షణా దృష్టి నెరపవలయు.

## పదవ సూత్రము

అన్యాశ్రయాణాం త్యాగోऽనన్యతా.

ఇతర ఆశ్రయముల నన్నింటినీ త్యజించి పరాభక్తి భావముపైననే అన్యచింత లేక చిత్తము న నన్యముగ నిలుపవలెను. సకల చర్యలనూ పరమాత్మ పై ఏకాగ్రతను పాదుకొల్పుటకు అవరోధము గాకుండ, అనుకూలత గలిగించునటుల రూపొందించు కొనవలెను.

అతడె శరణ్యమై అనంతమై సకలమై
అనన్యారాధనా ప్రసక్తి విముక్తమై
అలరారును చిత్తమేకమై అవ్యయమై
అమరానందసంధాయ కాత్మనిలయమై.

## పదకొండవ సూత్రము

లోకవేదేషు తదనుకూలాచరణం తద్విరోధిషూదాసీనతా.

భగవత్ప్రీతికి తన కడ్డు వచ్చు లౌకిక నైతిక కార్యము లన్నింటిపై ఉదాసీనత వహించి, భగత్ప్రీతికి అనుకూలమ్మైన

లౌకిక నైతిక కార్యముల నన్నింటిని ఏకాగ్ర బుద్ధితో ఆచరించ వలెను. త్రికరణశుద్ధిగ తన భావనల నన్నింటిని భగవంతునిపై అపారమైన ప్రేమను తా కలిగియుండు దిశలోనే సాగునటుల పరాభక్తుడు చూచుకొనుచు జాగ్రత్త పడవలెను.

లోక వేద వ్యాపార నియతుల నెల్లను
లో చూపుతో దీక్షగ వీక్షించి నియతిగ
లోకేశు చింతనయె ఏకైక లక్ష్యమై
లోబడక నితరములకు లెక్క సేయవలెన్.

## పంద్రెండవ సూత్రము

భవతు నిశ్చయదార్ఢ్యాదూర్ధ్వం శాస్త్రరక్షణమ్.

పరిపూర్ణముగ భగవదంకితముగ జీవనము గడపదలచిన పరా భక్తుడు గూడ, శాస్త్రములను మన్నించి లౌకిక ధర్మములను పాటించి ధర్మ రక్షణ గావించవలెను. ఉన్న ఉనికి ఉత్తమ ఉనికిలో భాగమే నన్న సత్యమును గ్రహించి దానిని సముచిత ముగ మన్నించి ఉన్నత పథము వైపు అడుగు వేయవలయును. నేల విడిచిన సాము కూడదు.

పరిపూర్ణ భక్తి భావయుతుడై పరమాత్మ
పరిచర్యయె సర్వానుష్ఠానమై యొప్పు
పరమ భక్తుడును, తానియతిగ లోకధర్మ
పరిధెరిగి శాస్త్రవిధి నడువవలెను ప్రీతిన్.

## పదమూడవ సూత్రము

అన్యథా పాతిత్యాశఙ్కయా.

శాస్త్రానుసారముగ పరాభక్తుడు చరించనిచో ఆ శాస్త్రోల్లంఘనము వలన అతడు ఆధ్యాత్మిక జీవన పథంనుండి పతనమయ్యే ప్రమాదం పొంచి ఉంటుంది. ఇహపర అనుసంధాన క్రమమును, క్రమతను మన్నించి పాటించవలెను.

శాస్త్ర బద్ధము గాక జీవికను సాగింప
శాపమగును స్వేచ్ఛ, మార్గమును మార్చ
శాశ్వతానందము కరతలామలకమవగ
శాస్త్ర రక్షణయె దివ్యవీక్షణ సకలమునకు.

## పద్మాల్లవ సూత్రము

**లోకోఽపి తావదేవ కింతు భోజనాది**
**వ్యాపారస్త్వాశరీరధారణావధి.**

భక్తుడు తాను బాహ్య ప్రపంచ చైతన్యమును పూర్తిగా మరచి ఆత్మచింతనయే సర్వమై సాగునంతవరకు లౌకిక ధర్మములను తన సామాజిక అనుబంధములలో పాటించక తప్పదు. తప్పకపాటించవలెను. కాని, వాటిని భగవదిచ్ఛయైన తన ఇచ్ఛానుసారము నెరపనగును. ప్రాణమున్నంతవరకు దేహరక్షణ కవసరమైన అన్న పానాది లౌకికేచ్ఛలన్నియు అవశ్య మవధరింప వలసినవే. పరిమితులు మించక అతిని వర్జించి వాటిని నిరసించక యాచరించవలసినదే. శరీర మాద్యం ఖలు ధర్మ సాధనమ్.

కనుపించు విశ్వరీతు లెల్ల కవన మనుచు
కల్ల నిజ మెరుక పడునందాక కదలు కల్ల
కదలు నందాక శ్వాసకళేబరాన కదలు
కదలంగ, అన్నపానాది లౌకికేచ్ఛ లెల్ల.

## పదిహేనవ సూత్రము

తల్లక్షణాని వాచ్యన్తే నానామతభేదాత్.

భక్తి లక్షణములను గూర్చి వివిధములైన నిర్వచనము లున్నందున ఆయా మతముల మననును ఇప్పుడు విశదీకరింతుము.

జీవాత్మ పరమాత్మ జీవైక్య బంధమౌ
జీవశక్తి భక్తి లక్షణ నిర్వచనములు
జీవించే వివిధ రూపములలో, మాతృకకు
జీవ గగ్రగ మహనీయ ఋషుల జీవమై.

## పదహారవ సూత్రము

పూజాదిష్వనురాగ ఇతి పారాశర్యః.

అచంచలాను రాగంతో మొక్కవోని విశ్వాసంతో, మోడువారని ప్రేమతో నిరంతరంగా అంతరంగమంతా దివ్య చైతన్యముతో నింపి, బాహ్యాభ్యంతర శుచులై భగవంతుని రూపకల్పన గావించుకొని అర్చించి పూజించుట భక్తియని

పరాశరుని పుత్రుడు, శుకమహర్షి జనకుడునైన వేదవ్యాసుడు నిర్వచించెను. ఇది కాయిక భక్తి.

తన మేధా విభవంబు నెల్ల సవినయముగ
తరచి తరచి తగువైన రూపు నూహజేసి
తగ ప్రీతి నర్చించి పూజించి తరింపగ
తలపులను మలచుటే వ్యాసుని భక్తి సూక్తి.

## పదిహేడవ సూత్రము

కథాదిష్వితి గర్గః.

అత్యంత భక్తి శ్రద్ధలతో, ఏకాగ్రతతో భగవంతుని లీలలను, విజయములను, అనుగ్రహములను ఆగ్రహములను వివరించు కథలను పవిత్రాంతరంగులై, పదే పదే చెవులప్పగించి పారవశ్యముతో శ్రవణము జేయుట భక్తియని గర్గ మహర్షి మతము. ఇది వాచిక భక్తి.

గర్గముని యత్యంత గారవముతో బలికె
గగురు పాటున గళమెత్తి భగవాను కథల

గణివోలె నాడిపాడుటయె జీవనయజ్ఞ
గణుతిగా మలచుట గణితవ్య భక్తియనుచు

## పదునెనిమిదవ సూత్రము

ఆత్మరత్యవిరోధేనేతి శాండిల్యః.

వాక్కాయముల కన్న మిన్న మనసు. మనసు పరమాత్మతో తాదాత్మ్యమై పరిఢవిల్లెడు స్థితికి భంగము వాటిల్లనివ్వని అద్వైతాత్మానంద సంగమము భక్తియని శాండిల్యుని మనసు పల్కిన విశ్వాసగీతి. ఇది మానసిక భక్తి.

జీవుడా వేదనను మాని జీవన వేద
జీవమెరిగి తా జీవాత్మ నవలోకించి
జీవన ధర్మంపు ద్వంద్వముల పసిగట్టి
జీవించు టద్వైతముగ శాండిల్య భక్తి.

## పందొమ్మిదవ సూత్రము

నారదస్తు తదర్పితాఖిలాచారతా,
తద్విస్మరణే పరమవ్యాకులతేతి.

తనదైన వ్యాపారముల నన్నింటిని సాకల్యముగ భగవదర్పణ జేసి, "నీవేదప్ప నితఃపరంబెరుగను మన్నించి కావు మని" శరణుజొచ్చి, ప్రమాదవశమున భగవంతుని మాట మరపు వచ్చినచో అటుల జరిగినందుకు తీవ్రముగ వ్యాకులత జెందుట భక్తి యని నారదుని మహతీ గానం.

మహస్సుగ మహతి మీటుచా నారదమౌని
మన్నెముగ సర్వమును సర్వేశ్వరుని కిచ్చి
మనలేనయా నిను విడిచి నిముసమేనియును
మహానీయ! నీవె సర్వమనుట భక్తియనియె.

## ఇరువదవ సూత్రము

అస్త్యేవ మేవమ్.

పరాభక్తిని గూర్చి పైన జరిపిన విచారణయంతయు యథా తథముగ ఎటుల వివరించబడినదో అటులనే నిర్వచింప బడుచుండు గాక. అచరణలో వైవిధ్యమే గాని లక్ష్యమున భేదము లేని ఆ ఆలోచనలు చిన్మయములే. ఆదరణీయములే.

ఎటుల వివరింప బడియెనో ఇంత దనుక
ఎట్టి మార్పులును లేక మన నిండటులనే
ఎఱుకపడు దాని నిశ్చలత నిశ్చయముగను
ఎద నిండ ఏకైక సత్యంపు ఏఱువాకై.

## ఇరువది ఒకటవ సూత్రము

యథా వ్రజగోపికానామ్.

పరాభక్తి నిర్వచనములకు శ్రీ కృష్ణపరమాత్మను ద్వాపర యుగములో అన్య చింతనలు లేక ఏక మనస్కలై సేవించి తరించిన వ్రజపుర గోపికలు నిత్య సత్యమౌ నిదర్శనలు. పలకల అ ఆలు దిద్దని ఆ పడతుల హృదయ ఫలకాలపై అనితర సాధ్య ప్రణవ సాధన, సామ్యం లేని రీతిలో భగవదంకితం గావించు కొన్న ప్రపత్తి విశ్వరూప ప్రదర్శన. నారీ నారీ నడుమ మురారి. హరికీ హరికీ నడుమ వయ్యారి. ఆ రాస లీల అమలిన శృంగార హేల. అద్వితీయ ఆధ్యాత్మిక లీల న భూతో న భవిష్యతి.

ఎవరి మనమునందు ముకుందుడే నిండెనో
ఎగతాళికేని వేరు చింతన నప్పదో,
ఎక్కొలుపు చెల్ల కార్యములు కృష్ణ మయముగ
ఎరుగ, గోపికల బృందావనము భక్తిమయము.

## ఇరువది రెండవ సూత్రము

తత్రాపి న మాహాత్మ్యజ్ఞానవిస్మృత్యపవాదః.

గోపికాస్త్రీల పరిపూర్ణార్పిత ప్రేమ కేవల భావోద్రేక సంజనితమో, హేతు బద్ధము గానిదో గాదు. శ్రీ కృష్ణ పరమాత్మ భగవంతుడన్న ఎఱుక, భగవత్తత్త్వమునకు సంబంధించిన తర్కము వారి అనుభవములలో అనుభూతివలయంలో పుష్కలముగనున్నది. కాన దానిని ప్రమాదవశమున కలిగినదని విస్మరించుటకు, కేవలమని కొట్టివేయుటకు వలను గాదు. ఉద్ధవునితో ఆ గోపకాంతలు పలికిన పలుకులు ఉపనిషత్తు లున్నంతవరకీ విశ్వమున చిరంజీవులు.

రాస క్రీడల లోన కామ క్రీడలు లేవు
రాచరిక భోగ భాగ్యాసక్తియును లేదు
రాగ విరాగాతీత పరమాత్మరుచులే
రాజిల్లు లోకాపవాదాతీతముగను.

## ఇరువది మూడవ సూత్రము

తద్విహీనం జారాణామివ.

పరమాత్మపై పరమాత్మ తత్త్వావగాహన లేక నిలుపు అపార ప్రేమ లౌకిక క్షణికసుఖావృతమై జారత్వ సమమై దిగజారును. నిత్య సత్యమును సాక్షాత్కరించదు. నిత్యానంద డోలికలలో ఓలలాడించదు.

నాతి నాతికిని  నడుమ నోమురారి నిలువ
నాదారక హరి హరికి నడుమాడు గోపిక
నాట్య భంగిమలందలి సమతత్త్వము లేని
నారి ప్రేమలెల్ల జారత్వమై నశించు.

# ఇరువది నాల్గవ సూత్రము

నాస్త్యేవ తస్మిన్ తత్సుఖసుఖిత్వమ్.

పరమాత్మపై అనన్యమైన అనంతమైన ప్రేమను పాదు కొల్పుకొని, ఆ పరమాత్మ కళ్యాణగుణ శోభలలో శోభాయ మానంగా విస్తృతమై, విలీనమై సరగు గోపికలకు, లౌకిక కామచింతన గాని, తత్సుఖాను భూతిపై ఇచ్ఛగాని, పాశవికానంద ప్రసక్తి గాని పొడ సూపదు. భగవంతుని సుఖమే వారి కానందము. తమకంటూ వేరొక సుఖము వారి నంటదు, వెన్నంటదు.

గాజుకన్ను లందు చూపు దోచని రీతి
గారడపు బాహ్యసుఖములందు ధ్వనించదు
గాసిలి, అనంత తత్త్వోన్మత్తాత్మోజ్జ్వల
గానము గోపికల నావహించిన రీతిన్.

# ద్వితీయాధ్యాయము - భక్తిమహత్త్వము

## ఇరువది ఐదవ సూత్రము

సా తు కర్మజ్ఞానయోగేభ్యోఽప్యధికతరా.

ఇంతవరకూ విశ్లేషించి వివరించిన పరాభక్తి విశదముగ కర్మజ్ఞాన యోగము లన్నింటికన్న శ్రేష్ఠతమ మయినది.

భావశూన్యసద్భావస్థితి పరాభక్తి
భావాతీతమై జ్ఞానకర్మయోగత్రయ
భావ సమైక్య సమ్మేళనా విష్కారమై
భావ పరిపూర్ణమై పూర్ణానుభూతమౌ.

## ఇరువది ఆరవ సూత్రము

ఫలరూపత్వాత్.

సకల యోగప్రయత్నముల అంతిమ ఫలితము పరాభక్తి స్థిరమగుట గాన పరాభక్తి ఫలరూపమై యున్నది.

పరమావస్థన సకలార్థములు నేకమై
పరగ, కర్మజ్ఞాన యోగత్రయము లవేల?
పరాభక్తి ఫలరూపమై ఫలాశ లేని
పరమార్థమై నిశ్చలమై నిర్ద్వంద్వమౌ.

## ఇరువది ఏడవ సూత్రము

ఈశ్వరస్యాప్యభిమానద్వేషిత్వాద్దైన్యప్రియత్వాచ్చ.

భగవంతునికి అహంకారమన్న అనిష్టము. ఆ అహంకార ద్వేషికి భక్తియన్న అత్యంత ప్రీతి. అందుకే ఆ ప్రేమ స్వరూపునిపై నిరంతరముగ ననంతముగ నిశ్చలముగ నిలుపు ప్రేమ తత్త్వమౌ భక్తి కర్మ జ్ఞాన యోగములు మూడింటికన్న మిక్కిలి ఉన్నతమైనది.

ప్రేమ పరాకాష్ఠ ప్రేమయే గాన, దైవ
ప్రేమ సాధనాసాధ్యసమైక్యమై, దివ్య
ప్రేమ సంజనితాత్మా నందైక్య సుభావ
ప్రేరణన నహంకార విముక్త సత్యమౌ.

## ఇరువది ఎనిమిదవ సూత్రము

తస్యా జ్ఞానమేవ సాధనమిత్యేకే.

పరాభక్తికి జ్ఞాన మొక్కటే త్రోవయని కొందరు గురువర్యుల ప్రగాఢ విశ్వాసము.

తెలిసికొని శాస్త్రముల పరిశోధించి తాను
తెలివిడిగ తత్త్వమెరిగి తరించ నాతయా
తెలివియె మోక్ష సిద్ధి గూర్చు ననుచు తెలిపిరి
తెలిసిన ఆచార్య వర్యులు కొంద రిలలో.

## ఇరువది తొమ్మిదవ సూత్రము

అన్యోన్యాశ్రయత్వ మిత్యన్యే.

తదితర గురు శ్రేష్ఠులు, భక్తి జ్ఞానములు మొండింటి కొకటి ఆధారమై మిత్రభావమున పరిఢవిల్లునని ప్రవచించిరి.

జ్ఞానము, భక్తి పరస్పరాధారములని
జ్ఞాతమవగ ననుభవమున విశదపరచిరి

జ్ఞానరూప సంసిద్ధి నెరిగిన బుధులు
జ్ఞానసంపన్నులై భక్తతతి తరింపగా.

## ముప్పదియవ సూత్రము

స్వయం ఫలరూపతేతి బ్రహ్మకుమారాః.

సృష్టి కర్తయైన బ్రహ్మయొక్క పుత్రులు పరాభక్తి ఏదేని కారణ కార్యముగాని, ఏదోఒక సాధన ఫలితము గాని కాదనియూ, అది తన ఫలితములను తనకు తానే సమకూర్చుకొనుననియు విశదీకరించిరి.

నా మతము నిశ్చయము వేరు మాటయె లేదు
నానావిధవివరణల విశ్లేషించగా
నా కెఱుక పడె, భక్తి తా మోక్ష మగు ననుచు
నారదుడు నివేదించె నిస్సంశయముగా.

## ముప్పదిఒకటవ సూత్రము

రాజగృహభోజనాదిషు తథైవ దృష్టత్వాత్.

తాను రాజకుమారుడనన్న సత్యమెరిగిన తరువాత సన్న్యాసి బాలకునిగా పెరుగుతున్న రాకుమారుడు రాకుమారుని వలె మెలగసాగెను. ఊహ తెలియని నాడు ఊరు వదలి వెళ్ళినవాడు ఎంతో కాలము తరువాత తిరిగి అచ్చటికి వచ్చి అది తన స్వగృహ మని తెలిసిన తరువాత స్వగృహావాసానుభవము పొందెను. ఆకలితో నున్నవాడు అన్నము తినినంతనే ఆకలిబాధ పోయి సహజ సంతృప్తిని పొందెను. తమ నిజ రూపములు తెలియకనే అజ్ఞాన సంజనిత చింతన లిడెడు వంతల వలయ పరిభ్రమణం. రాజరికం, స్వగృహానందం, తృప్తి యనునవి క్రొత్తవి కావు. ఉన్నవే. తెలియకనే తికమక.

అనుభవైకవేద్యమౌ ఆత్మ రూపమెల్ల
అనుసంధిత మవ ననుక్షణము భక్తిచే
అనుభవించిననె రాజ ప్రాసాద విభవము
అన్నప్రసాద మహిమయు దెలియవచ్చినటుల.

## ముప్పదిరెండవ సూత్రము

న తేన రాజపరితోషః క్షుచ్ఛాన్తిర్వా.

కేవల జ్ఞానము అనుభూతిని గూర్చదు. అనుభవమే సత్య సాక్షాత్కారము గావించును.

ఆకలది తీరునే అన్న పాత్రను జూడ!
ఆశీర్వాదమబ్బునే రాచనగరేగ!
ఆగమ శాస్త్రముల దివ్య జ్యోతులందున
ఆమ్రేడిత మవ భక్తి తా భగవంతుడా.

## ముప్పదిమూడవ సూత్రము

తస్మాత్సైవ గ్రాహ్యా ముముక్షుభిః.

ముక్తికి ముముక్షువులకు పరాభక్తియే ఏకైక మార్గము.

సకల మీ విశ్వమున సర్వేశు రూపమని
సహజమౌ జగతి నిత్యసత్యతత్త్వ మెల్ల
సత్యముగ సాక్షాత్కార మొనరించు భక్తి
సకల ముముక్షు సంఘములకును నవశ్యమౌ.

ముప్పది మూడు సూత్రములందు భాసించిన
ముక్తి సంధాయక ప్రవచన స్ఫూర్తి కలరి
ముకుళిత హస్తముల తోడ హృదయ మత్యంత
ముగ్ధముగ నంజలి ఘటించె నారదమునికి.

మనసు నిలకడ చాలు పరమేశ్వరుని పైన
మథింపగ బనిలేదు జీవన సాగరమును
మనుగడ మంచిగ సాగి తరించగ వలెనను
మహనీయ! నీదు వచనములు కనులు దెరిపించె.

సుఖ జీవనమె జీవతతి నిజమైన కోర్కె
సుఖముగ దాని సాధించెడు మార్గమొకటే
సుఖ దుఃఖముల నిరుగు పొరుగు వారందరును
సుమనస్కులై సమముగ పాలు పంచుకొనుట.

ప్రశాంత జీవనము పరిఢవిల్లంగ తాము
ప్రవిమల మనస్కులై అనంతాత్మ విలాస

ప్రజ్వలన మీ విశ్వమని యెరిగి నిలుపవలె
ప్రతిబంధ బంధ ముక్తికి సర్వ సమదృష్టి.

జీవులందరును తమ జీవన గమనమందు
జీవనాధారమై పరిభ్రమించు నిత్య
జీవ సత్య సాక్షాత్కారమునకై జేయు
జీవన ప్రక్రియ 'భక్తి' - దాని మర్మమెరుగ.

ఆలమందల తోడ ఆటలాడు గోపయ్య
ఆట పాటలే దక్క ఒల్ల మన్యమనిన
ఆ గోపికల మనసు ఆకట్టు కొనె మనము
ఆద్యంత మీ విశ్వమున నలరి యలరంగ.

రుక్మిణి! సీతగా మారుమీ ఇపుడీవు
రుద్రసమ మారుతి, నా లోన రాము జూడ
రుక్కుగ నురుకు చున్నాడనుచు రాముడైన
రుక్మిణీ వల్లభుడు భక్తి వెలుగు జూపగ.

నర నరమ్మున నా నారదుని సూక్తు లపుడు
ననయ జేసిన భక్తి భావపు పులకరింత

నవనవోన్మేషమై, వివిధమౌ సాధనల
నభ్యసించగ సాగించె సూక్తి పఠనమ్మ.

## మూడవ అధ్యాయము - భక్తి సాధనలు

## ముప్పది నాల్గవ సూత్రము

తస్యాస్సాధనాని గాయన్త్యాచార్యాః.

స్వానుభవముతో తాము సాక్షాత్కరించుకొన్న పరాభక్తి తత్త్వమును పరాభక్తి సాధకులకు సానుకూల్య మొనరించుటకై ఆచార్యవర్యులు పరాభక్తి సాధనములను గూర్చి ఋక్కులుగను శ్లోకములుగను గానము చేసినారు. ఆ వైవిధ్య గీతికలు ఏకాత్మక ములు. సమతత్త్వ సాక్షాత్కారమునకు సజావైన సహజోప కరణములు.

నిజతత్త్వ సందర్శనము నిత్యముగ నంద
నిజరూప నిజరూపు నిత్యమై యలరంగ
నిజానుభవమున నాచార్యవరులు, మున్నే
నియతిగ నుడివిరి వివిధ భక్తి సాధనముల.

## ముప్పది ఐదవ సూత్రము

**తత్తు విషయత్యాగాత్ సంగత్యాగాచ్చ.**

ఈ దృశ్యమాన ప్రపంచ మంతయునూ శాశ్వతము కాదనియు, మిథ్యయనియు దానిపై మమకారమును వీడి దృశ్య మాన పదార్థములయందు మమకారమును పెంచుకొని భవబంధముల జిక్కుకొనకుండుట ద్వారా పరాభక్తిని పొందనగును.

ఋషుల వేదఘోష వివరించ విశదముగ
ఋజువర్తనా ఫల సిద్ధికి నిస్సంగులై
ఋణ విముక్తులై నిర్మమముగ చరించవలె
ఋతమై జీవాత్మ సాక్షాత్కార మందన్.

## ముప్పదారవ సూత్రము

**అవ్యావృతభజనాత్.**

అన్వయక్రమంలో విషయ భంగము గావించు వానిని

వదలి భక్తి భావ పురోగమ నానుకూల్యములైన వానిని చేపట్టి నిరంతరముగా దైవమును భజించుట ద్వారా పరాభక్తిని స్థిరము గావించుకొనవలెను.

తా వ్యతిరిక్తముల త్యజియించు, సాధనల
తా అన్వయ క్రమమున తప్పక పాటించి
తాలిమితో నిరంతర దైవ భజన మందు
తా సకలమున నాత్మ బొడగాంచగావలెన్.

## ముప్పది ఏడవ సూత్రము

లోకేఽపి భగవద్గుణ శ్రవణకీర్తనాత్.

లౌకిక వ్యవహారములు నిర్వర్తించుచు గూడ, భగవద్గుణ శ్రవణ మనన సంకీర్తనల ద్వారా పరాభక్తిని పొంది సంకల్ప సిద్ధి నందనగును.

అహంకార మమకారములు నిశ్శేషమై
అనన్య భక్తి ఆయనంతుపై నిశ్చయమై
అవలోకించ, లోకమెల్లను సత్యమై
అనుష్ఠాన క్రమమై వర్ధిల్లు నిత్యమై.

## ముప్పది ఎనిమిదవ సూత్రము

**ముఖ్యతస్తు, మహత్కృపయైవ భగవత్కృపాలేశాద్వా.**

మహితాత్ములైన పుణ్య పురుషుల ఆశీర్వచన బలం ద్వారా లేదా ఈ క్షణమాత్రమైననూ ఈశ్వరానుగ్రహలబ్ది ద్వారా మాత్రమే పరాభక్తి సిద్ధించును.

పరమ పవిత్ర జీవన మతి నిష్ఠగ గడిపి
పరమాత్మ తత్త్వ పరిపూర్ణ మనస్కులైన
పవిత్రాత్ముల యాశీర్వాదమో, భగవాన్
పరమానుగ్రహమో గూర్చును, భక్తినెదన్.

## ముప్పది తొమ్మిదవ సూత్రము

**మహత్సంగస్తు దుర్లభోఽగమ్యోఽమోఘశ్చ**

మహాత్ములతో కలయిక చాలా దుర్లభమైనది. సాధు సజ్జన సాంగత్యము దుర్లభము, దానిని కోరి సాధింప నసాధ్యమైనది. ఆ అత్యంతమును దుర్లభమైన మహనీయుల దర్శన సాంగత్య

భాగ్యము ఊహకందదు, ఊహించి పరికించనెంచ గోచరముగాదు. తెలియ శక్యము గాని ఆ దివ్యాత్ముల దర్శనము అమోఘమైనది. అంత మెరుగనిది, పతన ముఖ మెరుగని పురోగామి.

సాధు సత్పురుష దర్శనము సాధ్యమే ఇల?
సాకల్యము భగవదంకితమై హృత్కమలము
సారసదళేక్షణుని సాక్షాత్కారమంది
సాగిలపడి నమస్కరించి చూచినగాని.

## నలువదవ సూత్రము

లభ్యతేఽపి తత్కృపయైవ.

అత్యంత దుర్లభము, అగమ్యము, అమోఘము నైన సాధు సత్పురుష సాంగత్యము నంది తద్వారా భక్తి యోగమును ఫల ప్రదముగ పొందెడు సదవకాశము, మహద్భాగ్యము ఒక్క ఈశ్వరానుగ్రహము వలననే లభించును. "ఈశ్వరానుగ్రహాదేవ పుంసా మద్వైతవాసనా మహద్భయ పరిత్రాణా విప్రాణాముప జాయతే". (అద్వైత గీత (1-1)

అమోఘమౌ సాధుజన సాంగత్య మమరును
అత్యంత ప్రీతి గొలువ, భగవదనుగ్రహము
అమరమై, అరచేతి ఉసిరికై, వెన్నంటు
అమలి నాంతరంగ ప్రవంతుల సవ్వడిన్.

## నలుబది ఒకటవ సూత్రము

తస్మిన్ తజ్జనే భేదాభావాత్.

భగవంతునికి, భగవద్భక్తులకు మధ్య ఎట్టి భేద భావమును లేని కారణమున ఈశ్వరానుగ్రహము వలన మాత్రమే తదితర సాధనలచే లభ్యము గాని భగవత్స్వరూపులైన సాధు సత్పురుషుల సాహచర్యం సులభమగును. ఇది తథ్యము.

సజ్జన సాంగత్యము లభించు నలవోకగ
సద్గతుల గల్గించగ సాధుజనుల కెపుడు
సరస వినోదియైన సర్వేశ్వరుని కృపన
సమమై భక్త భగవానుల ప్రేమ యలరున్.

## నలువది రెండవ సూత్రము

తదేవ సాధ్యతాం తదేవ సాధ్యతామ్.

అది యొక్కటే జరుగును గాక! అది మాత్రమే జరుగు గాక!! సత్యమే చేపట్ట బడును గాత! సత్యమే నిత్యమగు గాత!

విశుద్ధ చైతన్య విశ్వలీలా వినోద
విహారస్థలి హృదయమని తెలిసి, జీవి తా
విశ్వవిభుని నిలుప విశుద్ధ జీవనము నెరప
విభు డరుదెంచు నిత్యమిది సత్యమిది యనుచు.

## నలువది మూడవ సూత్రము

దుస్సంగస్సర్వథైవ త్యాజ్యః.

దుర్జన సాంగత్యము సదా పరిహరించదగినది. సత్సాంగత్య మెంత ఫలప్రదమో, దుష్టులకు చేరువగుట అంతే హానికరము.

కుటప మందలి విషఫలముల కుడువనగునే!
కుమతి సాంగత్యము సుమతులను గుప్పగూల్చు
కుమతి సుగుణములునూ విషము గలిపిన పాలు
కుమతి నంటిన సుమతియును తా కుమతి యగును.

## నలువది నాల్గవ సూత్రము

కామక్రోధమోహస్మృతిభ్రంశ బుద్ధినాశ సర్వనాశ కారణత్వాత్.

చెడ్డవారితో చెలిమి తత్క్షణమే పరిత్యజించాలి. ఎందుకంటే దుర్జన సాంగత్యం కామక్రోధ మోహాది అరిషడ్వర్గముల బంధిఖానాలో బందీని గావించి, చిత్తమును భ్రమింపజేసి, జ్ఞాపక శక్తిని నశింపజేసి, విచక్షణా శక్తిని విధ్వంసము గావించి క్రమ క్రమముగా మనలను సర్వనాశనము గావించును. ఆదిలోనే పసిగట్టి మొగ్గ దశలోనే సర్వ వినాశకారియైన దుర్జనులతోడి చెలిమిని, దుష్కర్మలతోటి పొందును సమూలముగా వర్జించవలెను. సర్వకాల సర్వావస్థలలో అప్రమత్తులైయుండి, చెడ్డపనులకు,

చెడ్డ ఆలోచనలకు, చెడ్డవారితో సాంగత్యమునకు అందుబాటులో లేనంత దూరములో నుండవలెను. చెడు వినము, చెడు కనము, చెడు అనమన్న మూడు కోతుల సంకల్పమును మన ఆచరణలో నిరంతరము అనువదించు కొనవలెను.

ఎవని చూపులు చెడు కోర్కెలను బెంచు హృదిన
ఎవని మాటలు అరిషడ్వర్గ కొలువు జేర్చు
ఎవని బాట మతిగొట్టి వివేకమును గూల్చు
ఎరిగి విడువగ వలయు- సర్వనాశమాపగన్.

## నలువది ఐదవ సూత్రము

తరఙ్గాయితా అపీమే సంగాత్సముద్రాయంతి.

కామక్రోధాదులు తొలుత నీటి బుడగలలా, స్వల్పమైనవిగా, అత్యంత అల్పమైనవిగా, బలహీనమైనవిగా గోచరించిననూ దుర్జన సాంగత్యంలో అంతంతయై, క్రమంగా విస్తరించి అంతు తెలియని అంభోధియంతగా విస్తృతి జెందుతవి, విస్మరిస్తే, ప్రమత్తులమై చరిస్తే, అవెంతటివిలేయని సరకు గొనక ఉపేక్షిస్తే

విముక్తుడై, విమలుడై, విరాగియై, విరాట్ సమస్వరూపుడై విరాజిల్లును.

సంగము విరక్తమై మనస్సు నిస్సంగముగ
సంగమించ నాత్మతో సర్వాంగము లాత్మ
సంగమమున త్రిగుణ నిర్ముక్తమై తరించ
సంసిద్ధమై బాహ్యాంతర భేదమొగ్గున్.

## నలువది ఎనిమిదవ సూత్రము

**యః కర్మఫలం త్యజతి, కర్మాణి సంన్యస్యతి తతో నిర్ద్వంద్వో భవతి.**

ఎవడు కర్మ ఫలముల నాశించి వానికై ఎదురు చూడక చరించునో, ఎవడు అహంకార పూర్ణములైన కర్మల నన్నింటిని సన్న్యసించునో, వాడు నిర్ద్వంద్వముగ సుఖదుఃఖాది ద్వంద్వభావనల బారి బడక, ముక్తుడై బంధ విముక్తుడై జీవన్ముక్తుడై, శాంత చిత్తుడై యలరారును. స్థిత ప్రజ్ఞుడు సకలము సిద్ధించిన వాడు గదా!

అతడు జీవన్ముక్తుడు, మోహ విముక్తుడు, స్థిత ప్రజ్ఞుడునై పరిఢవిల్లును.

ఎవడు ఎవడు లంఘించు నీ మాయోదధిని
ఎదిరి విఘ్నముల నెల్ల సరకు గొనక నవగ
ఎవడు మోహము వీడి సజ్జనుల గొలుచుచూ
ఎదిరి నిలుచును దుష్కృతము లొగ్గియతడే.

## నలువది ఏడవ సూత్రము

**యో వివిక్తస్థానం సేవతే, యో లోకబన్ధమున్మూలయతి, (యో) నిస్త్రైగుణ్యోభవతి, (యో) యోగక్షేమం త్యజతి.**

ఎవరైతే ఏకాంత ప్రదేశము నెన్నుకొని అటకు జనుదెంచి ఏకాంతముగ ఏక మనస్కుడై త్రిగుణాతీతుడై లౌకిక బంధముల నన్నింటిని సమూలముగా త్యజించి వాటి వాసనలకు దూరుడై, తన ఆతురతలను యోగ క్షేమములను పరిపూర్ణముగ సన్న్యసించి తన హృదయ వాసియౌ భగవంతుని త్రికరణ శుద్ధిగ సేవించునో అతడు బాహ్యాభ్యంతర శుచియై. విశుద్ధుడై,

విముక్తుడై, విమలుడై, విరాగియై, విరాట్ సమస్వరూపుడై విరాజిల్లును.

సంగము విరక్తమై మనస్సు నిస్సంగముగ
సంగమించ నాత్మతో సర్వాంగము లాత్మ
సంగమమున త్రిగుణ నిర్ముక్తమై తరించ
సంసిద్ధమై బాహ్యాంతర భేదమొగ్గున్.

## నలువది ఎనిమిదవ సూత్రము

యః కర్మఫలం త్యజతి, కర్మాణి సంన్యస్యతి తతో నిర్ద్వంద్వో భవతి.

ఎవడు కర్మ ఫలముల నాశించి వానికై ఎదురు చూడక చరించునో, ఎవడు అహంకార పూర్ణములైన కర్మల నన్నింటిని సన్న్యసించునో, వాడు నిర్ద్వంద్వముగ సుఖదుఃఖాది ద్వంద్వభావనల బారి బడక, ముక్తుడై బంధ విముక్తుడై జీవన్ముక్తుడై, శాంత చిత్తుడై యలరారును. స్థిత ప్రజ్ఞుడు సకలము సిద్ధించిన వాడు గదా!

కర్మఫలము వలదు కర్మలునూ వల దనుచు
కదలంగ కర్మ కర్మ ఫలాతీతము గను
కదల దెట్టి మాయ తా కదలుచు కదలించ
కడలి గంభీరతన నిజము కల్లయు దెలియ

## నలువది తొమ్మిదవ సూత్రము

యో వేదానపి సంన్యస్యతి కేవలమవిచ్ఛిన్నానురాగం లభతే.

ఎవడు వేదములను - వేదోపనిషత్తులను, వేద విదిత కర్మలను వేదాధ్యయనమును గూడ వదలి పరమాత్మ పైన అవిచ్ఛిన్నాను రాగమును పెంపొందించుకొనునో అతడు కేవల సచ్చిదానంద నిరంతర నిరవధిక స్రవంతియై వెల్లి విరియును. అతడు వేద స్వరూపమై, వివేకాంతరంగుడై విరాజిల్లును.

వేదశాస్త్రాధ్యయన పాండిత్య గర్వమును
వేగవిడిచి, ఎట్టి అహంకారమును లేక

వేగ నిర్ముక్తమై మన సాత్మ వెన్నంట
వేద వేద్యుడు వెన్నంటు సకలమై తాను.

## ఏబదియవ సూత్రము

స తరతి స తరతి స లోకాంస్తారయతి.

ఎవడు పరమాత్మపై అపారమైన ప్రేమను పాదుకొల్పుకొని దానిని దృఢము గావించుకొంటాడో, పదిలముగ పదిలపఱచు కొంటాడో అట్టి పరాభక్తుడు తాను తరిస్తాడు. ఇది తథ్యము. అంతే కాదు, తనతోపాటు ఈ లోకంలో చరించే ఇతరులను తరింపజేయటానికి దోహదకారియై నిలుస్తాడు, వారికి చేదోడు వాదోడుగా చరిస్తాడు, ముందుండి నడిపిస్తాడు.

ప్రేమ మయుడైన సర్వేశ్వరుని అత్యంత
ప్రేమతోడుత గొలిచి, తాను ప్రేమమయుడై
ప్రేమించు నెల్ల జగతిని పరమాత్మ రీతి
ప్రేమమయుతన తానును జగతియు తరించన్.

# నాల్గవ అధ్యాయము - భక్తి లక్షణము

## ఏబది ఒకటవ సూత్రము

అనిర్వచనీయం ప్రేమస్వరూపమ్.

ప్రేమ స్వరూప స్వభావములు వర్ణింప నలవి కావు, వివరముల కందవు. విశ్లేషించి నిర్వచింప నెంచగ నిర్వచనమునకు నిలువవు భాషా భావాతీతమై.

అందదాత్మ స్వరూపమౌ ప్రేమరూపము
అందికగ కుంచె వొయ్యారముల గులుకంగ
అంద దక్షరాకృతి నంద భావభాషల
అందముల నొదిగి తాననిర్వచనీయమై.

## ఏబది రెండవ సూత్రము

మూకాస్వాదనవత్.

మూగ తా భుజించిన పదార్థముల రుచుల నితరుల కెరిగింపలేని విధముగ, భక్తి అనుభూతి అనిర్వచనీయము. ఆ

అనుభవ మనుభవింపవలసినదే గాని వచించుటకు మాటలలో పొదగదు. భావ పరిధిలో ఇముడదు. భాషచట్రంలో కుదురుకొనదు. కవి కలంలో ఇముడని కమనీయ పదం, ఉలికొనల కందని మనోజ్ఞ రూపం. అనుభవమే మూలం. అనుభూతే పరాకాష్ఠ.

తా నారగించిన రుచుల వైవిధ్య మెల్ల
తా నొరులకు వినిపింపలేని మూగరీతి
తాదాత్మ్య మందియు భక్తి మధురతల తాను
తా నశక్తుడు భక్తు డితరులకు దెలుపంగ.

## ఏబది మూడవ సూత్రము

ప్రకాశ్యతే క్వాపి పాత్రే.

మాటలకందని ఏకాత్మానుభూతి, ప్రేమ స్వరూపులైన భాగవతోత్తములలో కొందరకు ఎప్పుడో ఎక్కడో ఒకప్పుడు చాలా అరుదుగా, వారు పరిపూర్ణముగ తదనుభూతి కర్హులని దృఢమైన పిమ్మట, ఈశ్వరానుగ్రహము వలన సాక్షాత్కార మగును.

అరుదుగ నెచ్చటో ఎప్పుడో ఒకరిద్దరు
అచ్యుతా ! విశ్వరూపము పొడగంటిమయ్య
అన్నింట ననుచు తా మనుభూతి నందుదురు
అరుదౌ పరమాత్మ రూపు - అర్హులై తాము.

## ఏబది నాల్గవ సూత్రము

గుణరహితం కామనారహితం ప్రతిక్షణవర్ధమాన మవిచ్ఛిన్నం సూక్ష్మతర మనుభవరూపమ్.

రూపాకృతి గొన్న విమల విశుద్ధ పరబ్రహ్మ విలసిత ప్రేమ స్వరూపులై అలరారెడు బహు కొద్ది మంది తాము సత్త్వ రజస్తమో గుణ త్రయి కతీతులై, కోరికల వలయంలో చిక్కుకొనక, పరమాత్మపై అపారమైన ప్రేమ ననుక్షణ మభివృద్ధి పరచుకొనుచు, ఆ అవిచ్ఛిన్నము, అతి సూక్ష్మము, అనంతాభ్యుదయకరము, ఆశాపాశ విముక్తము, గుణాతీతమునైన అనుభూతిమయ పరమాత్మానుభూతిలో ఏక మయ్యెదరు.

అనుభవమ్మే రూపమై, త్రిగుణ రహితమై
అడుగ కెద్దాని ననుక్షణము వృద్ధియగుచు
అవిచ్ఛిన్నమతి సూక్ష్మమునునై యలరారు
అనంతాత్మపై నిలుపు భక్తి అమర మగును.

## ఏబది ఐదవ సూత్రము

తత్ ప్రాప్య తదేవావలోకయతి, తదేవ శృణోతి, తదేవ భాషయతి, తదేవ చింతయతి

ఉత్తమోత్తమమైన ప్రేమ తత్త్వమును సాధించి సొంతము గావించుకొనిన భక్తునకు ఆ తరువాత, మరేమియునూ కనిపించదు, వినిపించదు. అతడు సత్య స్వరూప పరమాత్మ ప్రేమ స్వరూపమును మాత్రమే చూచుచుండును, ఆ విశ్వ ప్రేమ విషయములను గూర్చిన మాటలే తాను వినుచుండును. ఆ మాటలే మాటలాడుచు, దానిని గూర్చియే ఆలోచించుచుండును. సర్వం ప్రేమమయం, సర్వం సర్వేశ్వర మయం. తన మాట ప్రేమ, తన ఆట ప్రేమ, తన బాట ప్రేమ, తన చూపు ప్రేమ,

తన చేతలు ప్రేమ, తన రాతలు ప్రేమ, తన పూజలు ప్రేమ, తానే ప్రేమ, తనను చుట్టి ముట్టినదంతా ప్రేమ. ప్రేమ వినా ఏమీ లేదు, ఏమీ కనిపించదు, వినిపించదు, మాటకందదు.

అనంతాత్మ యనుభవము గాగనే, భక్తుని
అన్ని వ్యవహారము లాత్మమయమై, చూచు
అనంతు నన్నిట, మానవ సేవ నిక్కమౌ
అనంతు నారాధనయే యనుచు నార్తితోడ.

## ఏబది ఆరవ సూత్రము

గౌణీ త్రిధా గుణభేదా దార్తాదిభేదాద్వా.

మాధ్యమిక శ్రేణికి చెందిన భక్తి గౌణ భక్తి. అది గుణ సంబంధమైనది. సత్త్వగుణము, రజోగుణము, తమోగుణము అనుగుణ భేదములను బట్టి, ఆర్తిత్వము, అర్థార్థిత్వము, జిజ్ఞాసుత్వము అను భేదములను బట్టి మూడు విధములుగా దానిని పరిగణించనగును. అత్యుత్తమమైన భక్తి సౌధారోహణకు ఈ ద్వితీయ స్థాయి భక్తి మార్గములను చేపట్టి ఆచరించుట

ఆవశ్యకము. క్రమారోహణ ఆహ్వాన యోగ్యము. అది నిలకడగ నిశ్చయముగ ఉన్నత శిఖరములను చేర్చును. ఉత్తమగతులను గూర్చును.

గుణ ఆర్తాది భేదములందు గౌణ భక్తి
గుణ గణనన సత్త్వరజ స్తమో భేదమ్ము.
గుణింప అర్థార్థి ఆర్త జిజ్ఞాసు త్రయము
గుర్తింప రెండును మధ్యమస్థాయియేను.

## ఏబది ఏడవ సూత్రము

**ఉత్తరస్మాదుత్తరస్మాత్పూర్వః శ్రేయో భవతి.**

సత్త్వగుణము, రజో గుణము, తమో గుణము అన్న మూడింటి క్రమములో ప్రతి తరవాతి దానికన్న ముందున్నది నిశ్శ్రేయస పదమును జేర్చుటలో ఎక్కువ సహాయకారి. అంటే తమోగుణము కన్న రజోగుణము, రజోగుణము కన్న సత్త్వ గుణము మిన్నయగు ప్రయోజనములను గూర్చుటకు, సాధకునికి ఉన్నత సౌధారోహణలో ఉపకరించును. అటులనే

భక్తి నిచ్చెన అవరోహణ తమస్సును రజోగుణముగ తమో రజో గుణములను సత్త్వగుణముగ రూపొందించుకొని ఉత్తమ భక్తి సౌధము జేరుటకు ఆలంబన యగును.

తామస భక్తి, రాజ సత్త్వముల కన్నను
తా మోక్ష సిద్ధి గూర్చు కతన చివర జేరు
తానలరు మధ్యమున రాజసము, సత్త్వము
తా గూర్చ విశుద్ధ గుణ భక్తి, ముందు నిలువ.

## ఏబది ఎనిమిదవ సూత్రము

అన్యస్మాత్ సౌలభ్యం భక్తౌ.

ఇతర మార్గముల కన్న భక్తి సులభమైన మార్గము. మోక్ష సాధనకు భక్తి వినా వేరొక సంక్లిష్ట రహితమైన, అందరూ అనాయాసముగ నాచరించి సఫలత నందగల మార్గము లేదు. అతడే అన్నీ అయినప్పుడు, అతనినే జీవుడు తనకు సకలముగా తన సర్వస్వముగా విశ్వసించి సాగునప్పుడు మరి అట్టి భక్తికన్న,- అట్టి పరమాత్మపై అన్య చింతన లేని అపార ప్రేమాచరణ కన్న,

తారక మంత్రమేమి? తరించు మార్గమేమి? దానికదే సాటి. అదొక్కటే అన్నిటికీ సాటి. అన్నింటి కది మేటి. అన్నింట నదిమేటి. అది ఒక్కటే మేటి. లేదు దానికి సాటి. పాటించ నదియే పాడి.

అగోచరమౌ విశుద్ధాత్మ గోచర మవగ
అహం బ్రహ్మాస్మి నిత్యమై వెలుగును జూప
అన్య మార్గముల కన్నను భక్తి సుగమమై
అలవోకగ గూర్చు దైవపాదుకల సేవ.

## ఏబది తొమ్మిదవ సూత్రము

ప్రమాణాంతరస్యాన పేక్షత్వాత్స్వయం ప్రమాణత్వాత్.

దానికదే తా స్వయముగ ప్రమాణము. దానిని నిరూపింప వేరొక ప్రమాణమవసరము లేదు. పరిపూర్ణమైనది. సంపూర్ణముగ పరిపూర్ణమైనది. అదిగాని పూర్ణమింకొకటి లేనిది. దానిని పూరింప నలవి కానిది. పోల్చ వీలులేనిది.

తాను తన నెరుగును గాన తథ్యముగ తాను
తారకము జీవులను తరింప జేయ ననుచు

తా గోరదు భక్తి ఏ ఇతర ప్రమాణముల
తా తన ప్రామాణికతను నిరూపింపగన్.

## అరువదియవ సూత్రము

శాంతిరూపాత్పరమానందరూపాచ్చ.

భక్తి తాను శాంతి స్వరూపము, సచ్చిదానంద స్వరూపమునునై పరిఢవిల్లుచున్నది గాన, దానికి వేరొక ప్రమాణ మవసరము లేదు. చిత్తశాంతి ప్రేమ, చిన్మయుని కాంతి ప్రేమ, పరమానందము ప్రేమ, పరమాత్మ ప్రేమ. ప్రేమ గానిదేదియును లేదు. సర్వమును ప్రేమయే. విశ్వాసము ప్రేమ. నమ్మకము వివాదమునకు స్వస్తి బలుకును. వివాద రాహిత్యము శాంతి నికేతనము. శాంతి విరాజిల్ల బ్రహ్మానంద స్రవంతులు విస్తరించును. బ్రహ్మము సాక్షాత్కరించును.

విశ్వమే విష్ణు వనుచును తానాత్మయనుచు
వివేకము విశదపరచ భక్తిలో భక్తుడు

విశ్వమయుని విశ్వప్రేమ విశ్వసనీయ మవ
విహరించు శాంతుడై దివ్యానంద విరుల.

## అరువది ఒకటవ సూత్రము

లోకహానౌ చిన్తా న కార్యా,
నివేదితాత్మలోకవేదశీలత్వాత్.

తాను తన సర్వస్వమును - తన పరిమిత వ్యక్తిత్వమును, తన లౌకిక వ్యవహార సాకల్యమును తన హృదయాధి నాథుడైన పరమాత్మకు సమర్పించి, భగవదంకితముగ బ్రహ్మానంద సంభరితుడై బ్రతుకు వానికి తాపత్రయముల తాపత్రయముగాని, లౌకిక కష్టనష్టములను గూర్చిన తలంపు గాని కించిత్తయినను ఉండదు.

సకలమును భగవదంకితము జేసెల్లపుడు
సమర సానంద జ్యోత్స్నల దనియు భక్తుడు
సకలమున సర్వేశ్వరు గాంచు చమంగళము
సమగ్రముగ నాస్తియని లోకచింత విడుచు.

## అరువది రెండవ సూత్రము

న తత్సిద్ధౌ లోకవ్యవహారో హేయః, కిం తు
ఫలత్యాగః తత్సాధనం చ కార్యమేవ.

పరమాత్మపై అపారమైన ప్రేమ పొందిననూ, పొందు సాధనలో నున్ననూ లోక వ్యవహారములపై విముఖత చూపబని లేదు. సకలమైన లౌకిక శుభా శుభకార్యములను, వాటి ఫలములను భగవంతునికి అర్పణ గావించి ఆచరించవలెను.

భక్తి సాధకుడు సిద్ధుడైనను లోకముల
భరముగ దిరుగగ వలె, ఫలాశ లేకెపుడును
భగవద్భజనమున లోకహితకార్యములను
భవ్యముగ ననుసంధించుచు తా భక్తిగన్.

## అరువది మూడవ సూత్రము

స్త్రీధన నాస్తికవైరిచరిత్రం న శ్రవణీయమ్.

పరాభక్తుడు ఎల్లప్పుడు మోహమున బడద్రోయు స్త్రీల అంగాంగ సౌందర్య వర్ణనలను, ధన ధాన్య సంపత్తుల వైభవ వర్ణనలను, నాస్తికుల కథలను భగవంతునిపై శత్రుత్వము వహించువారి వివరములను వినకూడదు.

మాతృ భావన దక్క మలిన భావన లేక
మాధవుని దూషించెడువారి మాట మరచి
మాలిన్య సంపదలపై నాసక్తి విడిచి
మాన్యతగ చరించవలె భక్తు డెపుడు.

## అరువది నాల్గవ సూత్రము

అభిమానదంభాదికం త్యాజ్యమ్.

అభిమానమును, డంబమును త్యజించవలెను.

చేయు కార్యముల గొప్పలు తా చెప్పకుండ
చేతలను లోకహితము గోరి చేయవలెను
చేతలను ఫలితములను భగవదర్పణముగ
చేటు గల్పించు అసుర గుణము లొగ్గి తాను.

సంసారమున భార్య భర్తను ప్రేమించి సేవించు రీతి, ఏకైక ధ్యాన ధ్యేయ ధ్యాసలుగా మలచి, భక్తి పథమున పరాభక్తుడు సాగవలయును.

సత్త్వ రజస్తమో గుణముల నధిగమించి తా
సలలితముగ సంకల్ప భేద త్రిపుటి దాటి
సర్వాంకిత భావముతోడ సతి సేవక
సమముగ పరాభక్తి సాధించగావలెన్.

జీవన వ్యాఖ్య

ముప్పది మూడింట స్వరూప మహత్తులను
ముప్పది మూడింట సాధనలను గుణములను
ముచ్చటగ చిత్రించి, మనస్సును ముక్తికై
ముదము తోడుత భక్తిపై మరలించె మౌని.

కడలిన కదలిన హాలాహలామృతమ్ములు
కదలె సమముగ భగవదిచ్చనని తెలియంగ

తనియుదురు ప్రీతి భగవంతుడు పులకితుడవ
తరించు వసుంధరయును ధర్మ రక్షితయై.

## డెబ్బదిరెండవ సూత్రము

నాస్తి తేషు జాతివిద్యారూపకులధనక్రియాది భేదః.

అవిరళ భక్తి సిద్ధించగనే, జాతికుల, ధన పాండిత్య, సౌందర్యాది భేదములు నశించును.

సర్వము తానౌ సర్వేశ్వరుడు, తానే తన
సర్వస్వము గాగ సద్భక్తు మనంబున
సరసమునకైన జాతి మత కుల వర్గముల
సరిగమలు ధ్వనించవు స్వప్నమున నైన.

## డెబ్బదిమూడవ సూత్రము

యతస్తదీయాః.

భగవద్దృష్టిలో భక్తులందరునూ సమానులే. ఎందుకన వారందరూ ఆయన స్వభావ సంజనితులే.

కదలి కడలిపై శయనించు కన్నయ్యపై
కమనీయ భక్తి భావము, సమ భావమలరు.

కదలు ద్వంద్వ భావనలు కొండంత నైనను
కదలదేని మనస్సు, చపలమై లొంగిపోవ
కదలు జనార్ధనుడు నిన్ను వెన్నంటి గావ
కదలని నీ చిత్త మతని కదలించి నడుప.

కదల, భగవానుపై భక్తి కడతేరంగ
కదలు కరుణాభావము దీనులపై దీప్తిగ
కదలి దీనుడును కరుణామయుని కావ్వనుచు,
కల్ల ఈ భేద భావముల భావన లనుచు.

కదలంగ సద్భావన లవి స్థిరముగాగ
కమల నాథుని పాదసేవకుల సత్సంగ
కడలి గలువంగ, భక్తి మహిమను దెలియంగ
కదలెను మనము మరల సూత్రముల జదువంగ.

# ఐదవ అధ్యాయము – భక్తిమహిమ

## అరువది ఏడవ సూత్రము

భక్తా ఏకాన్తినో ముఖ్యాః.

ధ్యాన ధ్యేయ ధ్యాసలు మప్పిరిగొని భగవదంకితమై అనన్య ధ్యాన ధ్యేయ ధ్యాసలు లేని భాగవతోత్తముడు అత్యంతము ముఖ్యమైన పరాభక్తి తత్త్వ ప్రథమ శ్రేణికి చెందును.

సమభావస్థితి యంతరంగమున సమమై
సడలని యంతరంగ ద్యుతి సఫలముగాగ
సతతము సర్వ కర్మలన సవ్వడి మధ్యన
సడలని ఏక భావ పరిపూర్ణుడు ముఖ్యుడు.

## అరువది ఎనిమిదవ సూత్రము

కణ్ఠావరోధరోమా శ్చాశ్రుభిః పరస్పరం లపమానాః పావయన్తి కులాని పృథివీం చ.

పులకాంకిత దేహులై, రోమాంచంబున అమందానంద కందళిత హృదయార విందులై సజల నయనములతో మేఘములవలె నొప్పారు భక్తుల గొంతు జీరవోవును. మాటలు తడబడును. వారు తమను, తమ వంశములను తాము వసించి పరవశించు లోకములను తరింప జేతురు. వారి భక్తి వికాసము వారు తరించుటకే గాదు, వారిరుగు పొరుగువారి, మరియు సకల లోకముల కళ్యాణమునకే అంకితమై యలరారుదురు.

మేను పులకించు, నేత్రములు వర్షించు నా
మేఘముల పగిది, మాటలందున తడబాటు
మేళవించు భక్తులు గూడగ, మేళవమై
మేదినిన సుఖ శాంతులును మేలుగ గూరున్.

## అరువది తొమ్మిదవ సూత్రము

తీర్థీకుర్వన్తి తీర్థాని, సుకర్మీకుర్వన్తి కర్మాణి సచ్ఛాస్త్రీ కుర్వన్తి శాస్త్రాణి.

అతడు తా మునిగిన తీర్థములను తిరిగిన పుణ్యా

భూములను మరింత పవిత్రము జేయును. తాను జలకమాడిన చోట్లెల్ల పవిత్ర తీర్థములై యలరారును. తానాచరించిన కర్మలెల్ల పవిత్ర కర్మలై నిలుచును. తాను పఠించి ప్రవచించిన శాస్త్రములకు ప్రామాణికత చేకూరును. వారి పవిత్ర మానసము, సంకల్పము, సమాదరణము ధ్యేయము, ధ్యానము, ధ్యాస, ఆచరణము, అవలోకనము, అనుష్ఠానము. అంత సమున్నతములు. సమతత్త్వ సంధాయకములు. సమభావ ప్రేరకములు.

ప్రవిమల భక్తుని మేను పరమాత్మ తత్త్వ
ప్రకాశ మవగ నతడు, మునిగిన తీర్థమెల్ల
ప్రకటితమౌను, కృతము లెల్ల సుకృతములౌను
ప్రవచనము లెల్లను శాస్త్ర ప్రమాణము లౌను.

## డెబ్బదియవ సూత్రము

**తన్మయాః.**

భక్తులు భగవానునిలో సంవిలీనమై యుందురు. అందుచే వారి మనో వాక్కాయ కర్మలన్నియు దైవసమమై యలరారును.

తమ దేహము దేవాలయమై, పరబ్రహ్మము
తరలగ, లోకమంతయు తానైన ఈశుడు
తనలోకమవ లోక హితాన్యము లేలనని
తన లోకమున తా దిరుగు తన్మయుడగుచున్.

## డెబ్బది ఒకటవ సూత్రము

మోదన్తే పితరో నృత్యన్తి దేవతాః సనాథా చేయం భూర్భవతి.

ఉత్తమ భక్తితత్త్వమును సాధించి ఆ తత్త్వాంభోధిలో సచ్చిదానందము నొందు భక్తునిగాంచి అతని పితరులు సంతోష సంభరితు లగుదురు; దేవతలు సంతోషముతో నృత్యము జేయుదురు. వసుంధర ఇట్టివారి ఉనికితో తన ఉనికి సురక్షితమైనదని అమందానంద కందళిత హృదయారవింద యగుచున్నది.

తరింత్రు పితరులు సంతసించి తమ సంతతి
తరించుచుండ భక్త వతంసులై, సురలును

తనియుదురు ప్రీతి భగవంతుడు పులకితుడవ
తరించు వసుంధరయును ధర్మ రక్షితయై.

## డెబ్బదిరెండవ సూత్రము

నాస్తి తేషు జాతివిద్యారూపకులధనక్రియాది భేదః.

అవిరళ భక్తి సిద్ధించగనే, జాతికుల, ధన పాండిత్య, సౌందర్యాది భేదములు నశించును.

సర్వము తానౌ సర్వేశ్వరుడు, తానే తన
సర్వస్వము గాగ సద్భక్తు మనంబున
సరసమునకైన జాతి మత కుల వర్గముల
సరిగమలు ధ్వనించవు స్వప్నమున నైన.

## డెబ్బదిమూడవ సూత్రము

యతస్తదీయాః.

భగవద్దృష్టిలో భక్తులందరునూ సమానులే. ఎందుకన వారందరూ ఆయన స్వభావ సంజనితులే.

ఎవడు ఎవడు వీడెవడం చెంచక ఈశుడు
ఎవడు తనను సర్వైక్యముగ భావించునో
ఎరిగియె యనుగ్రహించగా భక్తలోకము
ఎరుగదు ఎవరు ఎవరో భగవ దన్యముగన్.

## డెబ్బది నాల్గవ సూత్రము

వాదో నావలంబ్యః.

అత్యున్నత భక్తి స్థాయినందుకొనిన వారు భగవంతుని గూర్చిగాని, భగవద్భక్తులను గూర్చిగాని. తత్త్వమునకు సంబంధించిన విషయములను గూర్చి గాని ఎట్టి వాదమునకునూ దిగరు. అహంకార రహితులు గాన విభేదించుట నెరుగరు.

వాదము లేదు ధ్యాన ధ్యేయ ధ్యాత
వావి వరుసలపైన, వాస్తవముల పైన
వాస్తవ మొక్కటే వాస్తవమై వాస్తవముగ
వాసము జేయగ భక్తుల కణము కణమునన్.

## డెబ్బది ఐదవ సూత్రము

**బాహుళ్యావకాశత్వా దనియతత్వాచ్చ.**

వాదము వలన అసమగ్రము, అసంపూర్ణమునైన బహుళ వ్యాఖ్యలకు, అభిప్రాయములకు అస్కారము గలుగును.

వాద దర్పణమునందు నిన్న సుందరమౌ
వాదము వాడి విడి నేడు వాసి దరుగనగు
వాదమనంత తీరములకు జేర్చి వాస్తవ
వాస్తవికతను వ్యంగ్యము జేయు దెలియగన్.

## డెబ్బదియారవ సూత్రము

**భక్తిశాస్త్రాణి మననీయాని తదుద్బోధకకర్మాణ్యపి కరణీయాని.**

భక్తిని గూర్చిన శాస్త్రములను వివరముగ చదువుచూ, మననము చేయుచూ, అవి నియమించిన కర్మలను చేయుచుండవలెను.

ఎటుల ఎటుల గూరు పరిపూర్ణ భక్తి ఎటుల
ఎటుల గూరు ననగ ఎటుల భక్తి శాస్త్రములు
ఎరుక జేసెనటుల సత్యముగ పరికించుచు
ఎట్టివ్యత్యాసములు లేక నాచరించ.

## డెబ్బది ఏడవ సూత్రము

సుఖదుఃఖేచ్ఛాలాభాదిత్యక్తే కాలే ప్రతీక్ష్యమాణే క్షణార్థమపి వ్యర్థం న నేయమ్.

సుఖదుఃఖాది ద్వంద్వములను జయించుటవలన కర్తవ్యములు తగ్గినందున మిగిలిన కాలమును వ్యర్థము జేయక లోక కళ్యాణ కార్యములకు సజావుగా ఉపయోగించు కొనవలెను.

లోక వ్యవహారానంతరము చేయంగ
లోకేశు పద సేవానుగత కార్యములను
లోకువ జేసి కాలయాపన చేయదగదు
లోకకళ్యాణసంధాత సేవ జేయన్.

## డెబ్బది ఎనిమిదవ సూత్రము

అహింసా సత్య శౌచ దయాస్తిక్యతాది చారిత్ర్యాణి పరిపాలనీయాని.

అహింస, సత్యము, నిర్మలత, దయ, విశ్వాసము అన్న గుణములను నిరంతరముగ కాపాడు కొనవలెను. ఆ గుణములను విడువక జీవనము గడుపవలెను. ఈ దైవీ సంపద నిశ్శ్రేయస పదమును జేర్చు నిత్యసత్య నిశ్శ్రేణి.

సౌశీల్య సద్వర్తనలు సదా లోచనా
సౌందర్య ఝురులు-హింసా నృత వివర్జనము
సౌకుమార్య చింతనము సద్భక్తి హితమౌ
సౌజన్య కరుణాశౌచముల సాధించన్.

## డెబ్బదితొమ్మిదవ సూత్రము

సర్వదా సర్వభావేన
నిశ్చింతితైర్భగవానేవ భజనీయః ॥

ఊపిరున్నన్ని నాళ్ళు. ఎవ్వడు ఎల్లవేళల నెట్టి స్థితినైన, ఎక్కడున్నను. ఎటులున్నను, పుండరీకాక్షాయని మరువక మనసు పెట్టి, అన్యచింతనలుమాని భగవంతుని భజించునో వాడు సదా సభాహ్యాభ్యంతర శుచియై యలరారునన్న సత్యమెరిగి నిరంతరం భగవద్ధ్యాన నిరతుడై, చిత్తమును నిశ్చింత నిలయముగ మలచు కొనవలెను. "అపవిత్రః పవిత్రో వా సర్వావ స్థాంగతోఽపి వా యస్స్మరేత్ పుండరీకాక్షం, సభాహ్యాభ్యంతరః శుచిః".

ఏ స్థితినైనను ఎక్కాలమునన్నైననూ
ఏకముగ భావము లన్నింటి నొకటిజేసి
ఏ చింతలే వరించక ఏకచింతనన
ఏకత్వముగ చింతించదగిన దాత్మయే.

## ఎనుబదియవ సూత్రము

సకీర్త్యమానః శీ ఘ్రమేవావిర్భవతి అనుభావయతి చ భక్తాన్ ॥

తా తన్మయుడై, సకలమును దైవార్పణ గావించి భజించు

భక్తునకు, ఆ తన్మయ తీవ్రతానుసారముగ భగవంతుడు, అహం బ్రహ్మాస్మి యను అనుభూతిని నిత్యము గావించును. నిత్య సత్య సాక్షాత్కారము నొనగూర్చును.

ఏ రూపమున భజింతు రా రూపముననే
ఏక భావ సమన్వితుడౌ ఏకేశ్వరుడు
ఏకముగ ననుభవమునకు దెచ్చు వేగంగ
ఏకీకృతభావనన భక్తి గణించుచున్.

## ఎనుబది ఒకటవ సూత్రము

త్రిసత్యస్య భక్తిరేవ గరీయసీ, భక్తిరేవ గరీయసీ.

భక్తి మార్గమే, జ్ఞాన కర్మ భక్తి భావములలో ఉత్తమమైన మార్గము. అది సత్యము. అదియే సత్యము. తదన్య నిత్యము లేదు, సత్యము గోచరించదు. వేరొక నిత్య సత్యము పొట మరించదు. పరమ సత్యము, నిత్యమునైన భగవంతుని గాంచుటకు భక్తియే మేలైనది.

మిన్ను విరిగి పడిన మిన్నకుండ, చలించక
మిన్నగ భగవంతునే భజించు భక్తిన
మిన్న భావము గాదెన్నడు భిన్న భావమ్ము
మిన్న భక్తి - జ్ఞాన కర్మముల కన్నయన్న.

## ఎనుబదిరెండవ సూత్రము

గుణమాహాత్మ్యాసక్తి, రూపాసక్తి, పూజాసక్తి
స్మరణాసక్తి, దాస్యాసక్తి, సఖ్యాసక్తి
వాత్సల్యాసక్తి, కాంతాసక్తి, ఆత్మనివేదనాసక్తి,
తన్మయతాసక్తి, పరమవిరహాసక్తి రూపా
ఏకధాఽప్యేకాదశధా భవతి.

దేవుని గుణ రూప లావణ్యములను వర్ణించుట, ఆయన దివ్య మంగళ రూపమును దర్శించుట, భగవానుని(గురు) చరణములను సేవించుట, పరమాత్మ నామములను పదే పదే స్మరించుట, యజమానిని సేవకుడు సేవించినటుల భగవంతుని సేవించుట, భగవంతుని మిత్రునివలె భావించి సేవించుట,

పుత్ర వాత్సల్యముతో పరమేశ్వరుని ప్రేమించి సేవించుట, భార్య భర్తను సేవించి నటుల భగవంతుని భర్తగా భావించి సేవించుట, భగవంతునికి ఆత్మ సమర్పణ గావించుట, భగవన్మయుడై చరించుట, భగవంతుని విడిచి వుండ లేకుండుట యను పదునొకండు మార్గముల ద్వారా భక్తి నాచరించ వచ్చును.

ఏకమై విశ్వరూపమున వర్ధిల్లినను
ఏక భావ విముక్తమై గాక, ప్రేమ తా
ఏకము జేయగ విభిన్న మార్గములను
ఏకాదశ మార్గము లావిష్కరింపగన్.

గుణ గణ వర్ణనము దివ్య రూప దర్శనము
గురుపాదుకల పూజ, దివ్య నామస్మరణ
గురిగ యజమాని సేవ, లలితమైన చెలిమి
గుణ సతి పతి సేవ, సంతతిపై మోహమ్ము.

గురు తరాత్మ నివేదనము, తన్మయత్వమ్ము
గుబులు కొని విరహ మోపలేని తీవ్రప్రేమ

గుర్తులు పదనొకండు భక్తి మార్గములకును
గురిగ తాదాత్మ్య మందగ దివ్యాత్మ యందు.

## ఎనుబది మూడవ సూత్రము

**ఇత్యేవం వదన్తి జనజల్పనిర్భయాః ఏకమతాః కుమార - వ్యాస - శుక - శాండిల్య - గర్గ - విష్ణు - కౌండిన్య - శేషోద్ధవారుణి - బలి - హనుమద్ - విభీషణాదయో భక్త్యాచార్యాః.**

మతాంతరమైన భావనలను లెక్క చేయక, అట్టి అల్ప భేదములను పరిగణించక, ఏక కంఠంతో, నిర్ద్వంద్వంగా, భక్తియే మోక్షమున కేకైక సాధనమని భక్తి శాస్త్రా చార్యులైన కుమారుడు, వ్యాసుడు, శుకుడు, శాండిల్యుడు, గర్గుడు, విష్ణువు, కౌండిన్యుడు, శేషుడు, ఉద్ధవుడు, ఆరుణి, బలి, హనుమంతుడు, విభీషణుడు మొదలగు వారు ప్రవచించిరి.

ఎవరో ఏమో యనుదు రనుచు వెనుదీయము,

ఎదురులేని విశ్వాసము చైతన్యమందు
ఎరిగి ఎరుక పరచెదము, భక్తియే సత్యము
ఎదిగి దివ్య చైతన్యమున నేకమవనని.

ఏక కంఠముతో వ్యాస శుక శాండిల్యులు
ఏకముగ జెప్పిరి, కుమార విష్ణువు హనుమలు
ఏకమై వల్లెయని పల్లవి ననుసరించ
ఏకతాళము తోడ నన్యులును శ్రుతి గలుప.

## ఎనుబది నాలుగవ సూత్రము

య ఇదం నారదప్రోక్తం శివానుశాసనం
విశ్వసితి శ్రద్ధత్తే, స భక్తిమాన్భవతి స ప్రేష్ఠం
లభతే స ప్రేష్ఠం లభత ఇతి.

ఇది శివుని యాజ్ఞ మేరకు, ఆయన అనుగ్రహ ఆశీర్వాదములతో మహర్షి నారదుని చేత వ్రాయబడిన గ్రంథము. విశ్వసించి పఠించి అనుష్ఠించిన వారికి భక్తి భావమంకురించి, ప్రవర్ధమానమై, సద్భక్తి వేద్యులుగా వారిని తీర్చిదిద్దును. ఉత్తమ

పరాభక్తులై ఈ గ్రంథ పాఠకులు ప్రేమ మయులై, తాము తరించి, తమ తోటి వారిని తరింపజేసి లోకములను ప్రేమమయము గావించెదరు. సర్వే జనాః సుఖినోభవంతు, సమస్త సన్మంగళాని భవంతు.

ప్రేమ ముక్తి కన్న మిన్న ముక్కంటికెపుడు
ప్రేమ మయుడైన సర్వేశ్వరుడు భక్తులకు
ప్రేమ మయుడైన సర్వేశు పైన ననన్య
ప్రేమ నంకురింపజేయ ముందు వెన్నాడు.

ప్రేమ వికసించ పరమాత్మపై, భక్తుడు
ప్రేమించబడు ముల్లోకముల దిరుగు లేక
ప్రేమగ బంచె నారదుని భక్తి సూత్రముల
ప్రేమను విశ్వసించి ప్రేమమయుని జేరన్.

## జీవన వ్యాఖ్య - ముక్తాయింపు

జీవితా జీవన గమన మందు నిక్కముగ
జీవించ నీతి నియమములను దప్పకుండ

జీవనము భగవదనుగ్రహపాత్ర మగునను
జీవసూత్రమె భక్తి యని పలికె నారదుడు.

మనసు విచ్చలవిడితనము నాత్మ కర్పించి
మనఃపుష్పమును మనోజ్ఞముగ దీర్చు మనుచు
మరుమాట లేక మనుగడ సాగించ నిలన
మదమాత్సర్యములు వీడ శాంతి లభించు.

సర్వ మత డని దెలిసి సర్వమున నతని జూడ
సమస్య ఏమి సర్పుల మధ్య దిరుగంగ నిలన?
సమసి వేఱుభావము లెల్ల, సహజీవనము
సమకూరగ శాంతి జ్యోత్స్నల శయ్యలందు.

'సద్గురు వాణి' లో వ్యాస గురుడౌ నారదుడు
సమతత్త్వ సిద్ధి గూర్చగ నీ విశ్వమునకు
సమ్మతి గూర్చిన భక్తి సూత్రముల శేషుడు
సవినయముగ తెనుగున బల్కెను తెలిసినంత.
నీల కంధర! నితాంతాపారభూతదయ
నీతమై నీ పాద సన్నిధిన తరించగ

నీ పాద కమల సేవనము నియతిగ గూర్చి
నీ పాదార్చకుల తోడ నెయ్యము గూర్చుము.

నీ కంకిత మొనరింతు భక్తిగ నా హృదయ
నీలోత్పలయుతముగ ఈ కృతిని నమ్రతన
నీ శుభదృష్టి విశ్వమున నీరాజనమై
నీకాశముగ నీలి రాగము వర్ధిల్లన్.

పావన శ్రీహరి నామము పలికిన జాలు
పాపములు డొర్లు నటంచు బుక్కులు బలుకగ
పాతకులార! ఓగీతముగ నందుకొనుడీ
పావన చరితులై పరమాత్మను నుతించన్.

*ఓం శాంతిః ఓం శాంతిః ఓం శాంతిః*



వెల: అమూల్యం

ధర్మాన్ని కాపాడండి అది మిమ్మల్ని కాపాడుతుంది

తిరుమల తిరుపతి దేవస్థానములు

Published by Dharma Prachara Parishat, T.T.D.
and printed at Sri Parasarya Press, Vyasashram, Yerpadu.